# అభివృద్ధి చేసేవారిని ఆదరించండి

- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్‌రెడ్డి
- గులాబీ పార్టీలోకి కాంగ్రెస్, బీజేపీ నాయకులు
- కండువాలు కప్పి ఆహ్వానించిన దాసరి



కాల్వశ్రీరాంపూర్: బీఆర్ఎస్‌లో చేరిన ముదిరాజ్ సంఘం నాయకులతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్, నవంబర్14: 'చెప్పుడు మాటలు విని చెయ్యి గుర్తుకు ఓటేయద్దు చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను ఆదరించాలి' అని పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. మండలంలోని ఆశన్నపల్లెకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మంగళవారం దాసరి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీజేపీకి చెందిన నరిగె రాజ్‌కుమార్, సామ రజినీకాంత్, కదురు వెంకటేశ్, కదురు అజయ్, కాంగ్రెస్ నేతలు పెండ్లి వెంకన్నకు మనోహర్‌రెడ్డి పెద్దపల్లిలోని తన క్యాంపు ఆఫీసులో గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ తనను గెలిపిస్తే అన్నివర్గాలకు అండగా ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, కూనారం సీఏసీఎస్ చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, ఎంపీటీసీ పెండ్లి సంపత్, సర్పంచ్ ఆడెపు శ్రీదేవీరాజు, గ్రామ అధ్యక్షుడు కూస హరీశ్, యూత్ అధ్యక్షుడు కదురు రాజ్‌కుమార్, ఆర్బీఎస్ కోఆర్డినేటర్ ఎరుకల మల్లయ్య, నాయకులు కూస రాజు, కూస నితిన్, మంద రంజిత్ ఉన్నారు.

**మంగపేట నుంచి ముదిరాజ్‌లు..**

మంగపేట గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నేతలతో పాటు ముదిరాజ్ కులస్తులు దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. చేరినవారిలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చుంచు సదానందం, ఉపాధ్యక్షుడు పిట్టల శంకర్, నాయకులు చుంచు సంపత్, తిరుమల శ్రీనివాస్, రాజు, కనుకయ్య, ప్రశాంత్, అభి, విఘ్నేష్, శంకర్, రాజేశ్, చుంచు గణేశ్, పిట్టల రాజేందర్, చుంచు రమేశ్, శంకర్, కుమార్, ఈర్ల నర్సయ్య, భూమయ్య, తూడి కనుకయ్య, బుర్ర రమేశ్, కేతిరి రాజయ్య, బుర్ర సాగర్, తిరుమల కనుకయ్య లు బీఆర్ఎస్ లో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, సర్పంచ్ బుర్ర మంగ సదానందం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కారెంగుల రమేశ్, ఉప సర్పంచ్ కానిగంటి శేఖర్, గ్రామ అధ్యక్షుడు బుర్ర తిరుపతిగౌడ్, వార్డు సభ్యులు నాయకులు, రమేశ్, సువర్ణ బిట్టు తదితరులు ఉన్నారు.

# ఓటరు స్లిప్పుల పంపిణీపై దృష్టిపెట్టండి

- రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్

పెద్దపల్లి, నవంబర్14: ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ, ఓటరు స్లిప్పుల పంపిణీపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. వీసీలో పెద్దపల్లి జిల్లా నుంచి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ప్రతి ఓటర్‌కు ఓటర్ స్లిప్పు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి భూపాలపల్లి జిల్లాలో ఉన్న మండలాలకు ములుగు జిల్లా అని ముద్రణ జరిగిందని, అదే విధంగా పోలింగ్ సమయం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అని ముద్రించారని, దీనిని సవరించాలని కోరారు. వీసీలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, ఈడీఎం కవిత పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా బాలల దినోత్సవం



సుల్తానాబాద్ : స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

సుల్తానాబాద్, నవంబర్ 14 : పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాలలో మంగళవార బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరై వేడుకలను ప్రారంభించారు. తొలిప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక బృందం తదితరులున్నారు.

## బాల సదనం భవనాన్ని ప్రారంభించిన కలెక్టర్

పెద్దపల్లి, నవంబర్14: జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం పెద్దపల్లిలో బాల సదనంను జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ప్రారంభించారు. పిల్లలకు జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలల దినోత్సవం నాడు బాల సదనం ప్రారంభించడం సంతోషకరమన్నారు. బాల సదనంలో 6 – 18 ఏళ్లలోపు నిరాశ్రయులైన బాలికలకు వసతి సౌకర్యం కల్పిస్తారని తెలిపారు. అనాథలు, పాక్షిక అనాథలకు, రక్షణ సంరక్షణతో పాటు పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు దోహదపడే విధంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, బాల రక్ష భవన్ కో –ఆర్డినేటర్ సుగుణ, పెద్దపల్లి సీడీపీవో కవిత, మంథని సీడీపీవో పద్మ, డీసీపీవో కమలాకర్ , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్స్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



పెద్దపల్లి: అనాథ బాలికలు, అధికారులతో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

# విజయరమణారావు..చిల్లర మాటలు మానుకో

- దమ్ముంటే నాపై చేసిన ఆరోపణలు నిరూపించు
- పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థికి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సవాల్



పెద్దపల్లి: మాట్లాడుతున్న పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, నవంబర్14: సంస్కారం, నీతి నిజాయితీ లేని కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు చిల్లర మాటలు మానుకోవాలని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి హితవుపలికారు. దమ్ముంటే నాపై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపాలని సవాల్ విసిరారు. దేశంలో ఒక వ్యక్తికి రెండు పాన్ కార్డులు ఉండవు కానీ కాంగ్రెస్ అభ్యర్థి 2108 నామినేషన్ సమయంలో ఒక నంబరు ఇప్పుడు మరో నంబరు వేశారని ఆరోపించారు. రెండు పాన్ కార్డులు ఎందుకు మెయింటెన్ చేస్తున్నాడో చెప్పాలని ప్రశ్నించారు. అతడి పేరిట ఇతర దేశాల్లో అకౌంట్లు ఉన్నాయని, లావాదేవీలు కూడా జరిగాయని ఒకరూ రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేస్తే, సదరు అధికారి పరిశీలించి తన నిర్ణయం చెప్పారని తెలిపారు. నీపై వచ్చిన ఆరోపణలను నిరూపించుకోవాలని కానీ అవీ దొంగ పత్రాలని నీకు నీవే నిర్ధారించుకుంటే ఎలా అని ప్రశ్నించారు. అంటే నీపై ఇతరులు చేసిన ఆరోపణలు మాత్రమే దొంగవని చెప్తున్నావ్ కానీ నీవు ఇతరులపై చేసిన ఆరోపణలు మాత్రం నిజమని చెప్పడం అవివేకానికి నిదర్శనమన్నారు. ఇప్పటికే రెండుసార్లు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు ఛీ కొట్టారని గుర్తు చేశారు. పెద్దపల్లి ప్రజలు నిజాయితీ, నిబద్ధతకు ఓటు వేస్తారని, నవంబర్ 30న ఓటర్లు నిర్ణయిస్తారన్నారు. లేనిపోని ఆరోపణలు చేస్తూ ఓట్లు దండుకోవాలని చూస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో విజయరమణారావు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. భూకబ్జాలు, ఇసుక దందాపై నీవు నాపై చేసిన ఆరోపణలను నిరూపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతపణి సత్యనారాయణరెడ్డి, ఓదెల జడ్పీటీసీ గంట రాములుయాదవ్, పెద్దపల్లి ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, నాయకులు వేములు రామ్మూర్తి, మొబిన్, పైడ రవి, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, పెద్ది వెంకటేశ్, పురుషోత్తం, కొయ్యడ సతీశ్‌గౌడ్ పాల్గొన్నారు.

# ప్రజలవద్దకు వెళ్లి పథకాలను వివరించండి

- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం



మంథని : రాజగృహలో పార్టీలో చేరిన మహబూబ్‌పల్లి కాంగ్రెస్ నాయకులతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

మంథని, నవంబర్ 14: 'ప్రజల వద్దకు వెళ్లండి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేసిన అభివృద్ధి పనులను వివరించండి' అంటూ మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంథని రాజగృహలో కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జక్కుల శ్రీనివాస్, ముత్తారం మండలం పారుపల్లికి చెందిన యువకులు, మంథని మండలం నగరంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మహబూబ్‌పల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు బూడిద రాజయ్య, మంథని లావణ్య పోచం, మోతె మనెమ్మ శ్రీనివాస్‌రెడ్డితో పాటు మరో 50 మంది, మహాముత్తారం మండలం కనుకునూర్ గ్రామానికి చెందిన 30 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి పుట్ట మధూకర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గాన్ని అనేక ఏండ్లు పాలించిన కాంగ్రెస్ అభివృద్ధిని విస్మరించిందని మండిపడ్డారు. అధికారాన్ని అడ్డంపెట్టుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. 2014లో ఎమ్మెల్యేగా తాను ఎన్నికైన తరువాత సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. రోడ్ల, వంతెనలు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత తనకే దక్కిందన్నారు. ఓ వైపు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నా తల్లి పేరిట ఏర్పాటు చేసిన పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేశానని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా తాను అందించిన సేవలను నియోజకవర్గ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన కోరారు. కార్యకర్తలంతా రాత్రింబవళ్లు కష్టపడి గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా శ్రమించాలని విజ్ఞప్తిచేశారు.